# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
25.09.2025

24 క్యారెట్లు 9,88.300 | కిలో వెండి 1,20,000 | 30 °C | సంపుటి:3 | సంచిక:269

www.vishalabharati.com


## హుస్సేన్‌సాగర్ నయా లుక్..



- సాగర తీరంలో స్కై వాక్, సైకిల్ ట్రాక్
- 10 కి.మీ.మార్గంలో సైకిల్ ట్రాక్, స్కై వాక్
- గతంలోనే ప్రతిపాదనలు రూపొందించిన హెచ్ఎండీఏ
- సీఎం కోర్ అర్బన్ అభివృద్ధి ప్రణాళికలతో మార్గం సుగమం

2



## చంద్రబాబు, రేవంత్ ఇద్దరూ దోషులే

- తెరపైకి ఓటుకు నోటు కేసు
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
- ఏపీ సీఎం చంద్రబాబునాయుడు
- జెరూసలేం మత్తయ్య సుప్రీంకోర్టు
- జస్టిస్ బీఆర్ గవాయ్‌కి బహిరంగ లేఖ
- ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌కు రూ.5 కోట్లు
- నారా లోకేశ్, టీడీపీ నాయకులు

2

“ ఓటుకు నోటు కేసులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పాత్ర ఉందని నిందితుడు జెరూసలేం మత్తయ్య సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌కి బహిరంగ లేఖ రాశారు.

## గ్రూప్-1 ర్యాంకర్లకు భారీ ఊరట




- తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్
- టీజీపీఎస్సీకి హైకోర్టు నుంచి ఊరట
- డివిజన్ బెంచ్ స్టే విధించింది
- వచ్చే నెల 15వ తేదీకి వాయిదా
- ఫలితాలు రెండు పర్యాయాలు రద్దు
- ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు

“ తెలంగాణలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి హైకోర్టు నుంచి ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. టీజీపీఎస్సీ గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్లు, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ దాఖలు చేసిన పిటిషన్ల తదుపరి విచారణను వచ్చే నెల 15వ తేదీకి వాయిదా వేసింది.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇటీవల తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ గ్రూప్-1 జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయాలని, కుదరని పక్షంలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలను రద్దు చేసి తిరిగి 8 నెలల్లో రీఎగ్జామ్ నిర్వహించాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని టీజీపీఎస్సీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో, ఉన్నత న్యాయస్థానం డివిజ్ బెంచ్ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో గ్రూప్ 1 మెయిన్స్ ర్యాంకర్లకు భారీ ఊరట కలిగింది.

**డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు...**

తెలంగాణలో గ్రూప్ 1 ఉద్యోగాల కోసం దశాబ్దానికి పైగా నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. ఇదివరకే గ్రూప్ 1 పరీక్షా ఫలితాలు రెండు పర్యాయాలు రద్దు చేశారు. ప్రస్తుతం మెయిన్స్ పూర్తి చేసి ర్యాంకుల జాబితా వచ్చింది. ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వడమే తరువాయి అన్న సమయంలో ఇలాంటివి జరగడం బాధాకరమని తెలంగాణ హైకోర్టు డివిజన్

మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్‌లు అజ్ఞానులు

- కృష్ణా జలాల్లో వాటా విషయం
- ఉత్తం కుమార్ రెడ్డిపై విమర్శలు
- మాజీమంత్రి హరీశ్ రావు ఆగ్రహం
- ముఖ్యమంత్రి ఒక దద్దమ్మ
- కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు
- రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది

2



“ ‘కృష్ణా జలాల్లో వాటా విషయం లో నీటి పారు దల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మళ్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు. నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్య మంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం’అని మాజీమంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణకు వాయు‘గండం’



- రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- వాతావరణ శాఖ వెల్లడించింది
- ఈ నెల 30 వరకు భారీ వర్షాలు
- వాతావరణ కేంద్రం ప్రకటించింది
- అల్పపీడనం బలహీనపడే అవకాశం
- ఈ నెల 26 నాటికి వాయుగుండంగా
- ఉరుములు మెరుపులతో వర్షాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనాల ప్రభావంతో రాష్ట్రంలో ఈ నెల 30 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం కొనసాగుతున్న అల్పపీడనం 12 గంటల్లో బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. రేపు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరొక్క అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 26 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని తదుపరి ఈ వాయుగుండం దక్షిణ ఒడిస్సా ఉత్తరాంధ్ర కోస్తా తీరం ప్రాంతంలో ఈ నెల 27న తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు ఒక ప్రకటనలో

మిగతా 2లో




## ఏ అర్హతతో వేశారు..!

- బీసీలకు రిజర్వేషన్ల అంశం
- మరోసారి చర్చనీయాంశమైంది
- హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతం
- పిటిషనర్లను హైకోర్టు నిలదీసింది
- ఈ తీర్పుతో ప్రభుత్వానికి ఊరట

2

## మన పవర్ తెలంగాణ సమాజానికి తెలుసు

- ఉద్యమకారులంతా ఒక్కటవ్వాలి
- కల్వకుంట్ల కవిత అన్నారు
- పలువులు పార్టీలో చేరారు
- అందరం ఉద్యమంలో పని చేశాము
- అమరవీరుల కుటుంబాలు బాగుండాలి
- ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలి


2



“ పాత ఉద్యమకారులంతా ఒక్కటైతే మన పవర్ ఏందో తెలంగాణ సమాజానికి తెలుసని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పాండురంగా రెడ్డి, బీఎస్పీ మల్కాజిగిరి ఇన్‌ఛార్జ్ అందుగుల సత్యనారాయణ సహా పలువురు ఉద్యమకారులు మాజీ ఎంపీ కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు.

## తెలంగాణలో కోకాకోలా కొత్త ప్లాంట్

- రాష్ట్రానికి మల్టీ నేషనల్ కంపెనీలు
- భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- యువతకు ఉపాధి అవకాశాలు
- క్యాబినెట్ సబ్-కమిటీ సమావేశం
- సీనియర్ అధికారులు హాజరయ్యారు




“ అనేక మల్టీనేషనల్ కంపెనీలు తెలంగాణలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ పెట్టుబడులు యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా సబ్సిడీలు, ప్రోత్సాహకాల ద్వారా వ్యవసాయ రంగానికి కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ఆయన అన్నారు. పారిశ్రామిక అభివృద్ధిపై జరిగిన క్యాబినెట్ సబ్-కమిటీ సమావేశానికి భట్టి విక్రమార్క అధ్యక్షత వహించారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మంత్రులు శ్రీధర్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై నివేదికను సమర్పించారు. మహేశ్వరంలో జేఎస్‌డబ్ల్యూ యూఏవీ ప్రైవేట్ కంపెనీ స్థాపనకు కమిటీ ఆమోదం తెలిపిందని తెలియజేశారు. తోషిబా

మిగతా 2లో




## రైల్వే ఉద్యోగులకు దీపావళి బోనస్

- కేంద్ర మంత్రివర్గం సమావేశం
- నరేంద్ర మోదీ నేతృత్వంలో
- దీపావళి బోనస్ ప్రకటించింది
- 78 రోజుల ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్
- రూ. 1,865.68 కోట్లు విడుదల
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు

**విశాలభారతి, జాతీయం:**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం సెప్టెంబర్ 24, 2025 నిర్వహించిన సమావేశంలో రైల్వే ఉద్యోగులకు దీపావళి బోనస్ ప్రకటించింది. 10.91 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు 78 రోజుల ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్‌గా రూ. 1,865.68 కోట్లు విడుదల చేయడానికి ఆమోదం తెలిపారు. ఈ బోనస్ దీపావళి, చట్ పూజా పండుగల ముందే ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయనున్నారు. అంతేకాకుండా, బిహార్‌లో రైల్వే డబుల్ లైన్, హైవే ప్రాజెక్టులు, షిప్‌బిల్డింగ్‌కు ప్యాకేజీలకు కూడా మంత్రివర్గం లైట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయాలు ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాలను

మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
25.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

## హుస్సేన్‌సాగర్ నయా లుక్..

**హైదరాబాద్:** హుస్సేన్‌సాగర్ చుట్టూ స్కైవాక్ సైక్లింగ్ ప్రాజెక్టుపై ఎట్టకేలకు కదలిక వచ్చింది. కోర్ అర్బన్ సుందరీకరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుస్సేన్‌సాగర్ 2.0 అంశాన్ని ప్రస్తావించారు. దేశ, విదేశాలకు చెందిన పర్యాటకులను ఆకట్టుకొనే విధంగా హుస్సేన్‌సాగర్ చుట్టూ స్కైవాక్, సైక్లింగ్, ఎంటర్‌టైన్‌మెంట్, నైట్‌లైఫ్ షాపింగ్ వంటి సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) అనుబంధ హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (హుమ్టా) గతంలోనే ప్రణాళికలను సిద్ధం చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రత్యేక ఎంటర్‌టైన్‌మెంట్ డిజైన్‌లను రూపొందించింది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టాలని ప్రతిపాదించారు. కానీ అప్పట్లో ప్రభుత్వం నుంచి స్పందన లభించలేదు.

## మన పవర్ తెలంగాణ సమాజానికి తెలుసు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఆనాడు అందరం ఉద్యమంలో పని చేశామని రాష్ట్రాన్ని సాధించిన విన్నింగ్ టీమ్‌గా నిలిచామని అన్నారు. ఇప్పుడు మనందరి ముందు ఉన్న లక్ష్యం సామాజిక తెలంగాణను సాధించుకోవడమేనని తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, యువత, ఆడబిడ్డలు అందరూ బాగుండాలన్నారు. ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. పెట్టుకున్న కొత్త లక్ష్యం కోసం పాత ఉద్యమకారుల పునరేకీకరణ జరుగుతోందని, పాత శక్తులంతా ఒక్కటైతే మన పవర్ ఏందో తెలంగాణ సమాజానిక తెలుసని అన్నారు. పాండురంగా రెడ్డి అన్న డెడికేషన్ గురించి తెలంగాణ మొత్తం తెలుసని, ఆయన మీద ఎన్నో కేసులు ఉన్నాయని, ఉద్యమంలో కూడా కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. నాటి ఉద్యమంలో తమ్ముడు సిరిపురం యాదయ్య చనిపోతే పాండురంగా రెడ్డి చాలా ఎమోషనల్ అయ్యారని గుర్తు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన వ్యక్తి సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతిలో చేరడం సంతోషమని అన్నారు. ఇలాంటి శక్తులు మనకు ఒక్కో జిల్లాలో యాడ్ అవుతూ ఉన్నారని, వారందరికీ ఓపెన్ హార్ట్‌గా వెల్కమ్ చెబుతున్నానని తెలిపారు. ఉద్యమకారులు కూడా ఉద్యమకారుల ఫోరమ్ పేరుతో పని చేసేందుకు ముందుకు వస్తున్నారని స్పష్టం చేశారు. కళా కారులు కూడా తమ పోరాటానికి మద్దతివ్వాలని కోరుతున్నారని తెలిపారు. పేదల పక్షాన నిలవడమే జాగృతి ప్రధాన లక్ష్యమని, కుత్బుల్లాపూర్‌లో హైడ్రా నిరుపేదల ఇళ్లు కూల్చితే మొదట వారికి మద్దతుగా నిలిచింది జాగృతేనని అన్నారు. జాగృతిలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని కవిత తెలిపారు. జాగృతిలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నాడు ఉద్యమంలో పనిచేశామని.. రాష్ట్రాన్ని సాధించిన విన్నింగ్ టీమ్‌గా నిలిచామని తెలిపారు. సామాజిక తెలంగాణను సాధించుకోవడమే ఇప్పుడు తమ ముందు ఉన్న లక్ష్యమని చెప్పారు. ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని ఆలోచన చేస్తున్నామని.. అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. పాత శక్తులందరం కలిసిన సందర్భంగా మన పవర్ ఏంటన్నది తెలంగాణ సమాజం గమనిస్తదని తెలిపారు. ఉద్యమకారులు సైతం ఉద్యమకారుల ఫోరమ్ పేరుతో పనిచేసేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. కళాకారులు సైతం తమ పోరాటానికి మద్దతివ్వాలని కోరారు.

## ఏ అర్హతతో వేశారు..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్ల అంశం మరోసారి చర్చనీయాంశమైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరుకు చెందిన జలపల్లి మల్లవ్వలు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వీరు పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ ప్రకారం ఈ రిజర్వేషన్లు అమలు చేయాలని.. అదే సమయంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడాన్ని రాజ్యాంగ విరుద్ధంగా పరిగణించాలని కోరారు. పిటిషనర్ల వాదన ప్రకారం.. 42 శాతం రిజర్వేషన్ల వల్ల మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయి. ఇది రాజ్యాంగ విరుద్ధమని.. అలాగే ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను వక్రీకరించే విధంగా ప్రవర్తిస్తోందని పేర్కొన్నారు. అందువల్ల పాత విధానంలోనే ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. ఈ పిటిషన్‌పై సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణలో పిటిషనర్లను హైకోర్టు నిలదీసింది. "ప్రభుత్వం నుంచి ఏదైనా కాపీ మీకు అందిందా? కేవలం పత్రికా వార్తల ఆధారంగా ఎలా పిటిషన్ వేస్తారు..? ఈ పిటిషన్ వేయడానికి ఎలాంటి అర్హత ఉంది అంటూ ప్రశ్నించింది. పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలు లేదా క్లిప్పింగ్‌లు కోర్టులో ఆధారాలుగా పరిగణలోకి రావు అని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం మీడియా రిపోర్ట్‌ల ఆధారంగా పిటిషన్ వేయడం సరికాదు అని హెచ్చరించింది. అందువల్ల పిటిషన్లను కొట్టివేస్తూ స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో, న్యాయవర్గాల్లో చర్చకు దారితీసింది. ఒకవైపు ప్రభుత్వం తీసుకున్న రిజర్వేషన్ విధానంపై భవిష్యత్‌లో మరోసారి న్యాయపరమైన సవాళు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు పిటిషనర్లకు గట్టి సందేశాన్ని ఇచ్చాయి. చట్టపరమైన ఆధారాలు లేకుండా కేవలం పత్రికా కథనాలపై ఆధారపడి దాఖలు చేసే పిటిషన్లను భవిష్యత్తులో కూడా కోర్టు పట్టించుకోదని ఈ తీర్పు సూచిస్తోంది. ఈ తీర్పుతో ప్రభుత్వానికి ఊరట లభించినట్లు అయింది. ఇప్పుడు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసే ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది. ఈ నిర్ణయం స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేస్తుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# గ్రూప్-1 ర్యాంకర్లకు భారీ ఊరట

మొదటి పేజీ తరువాయి




బెంచ్ పేర్కొంది. అయితే సింగిల్ బెంచ్ టీజీపీఎస్సీకి ఇంటిగ్రిటీ లేదంటూ పెద్ద మాటలు వాడకం సరికాదని అభిప్రాయపడింది. గ్రూప్ 1 పోస్టుల అంశం పిటిసన్‌పై తెలంగాణ ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను, తుది మార్కుల జాబితాను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ సమాధానపత్రాలను రీవాల్యుయేషన్ చేయాలని ఆదేశించింది. వీలుకాని పక్షంలో 8 నెలల్లోపు మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని తీర్పు ఇచ్చింది. చివరగా ఉమ్మడి ఏపీలో 2011లో గ్రూప్-1 నిర్వహించి పోస్టులు భర్తీ చేశారు. ఆ తర్వాత 2022లో నిర్వహించగా ఆ పరీక్షను సుప్రీంకోర్టు రద్దు చేసింది. తరువాత లీకుల వ్యవహారం, వాల్యుయేషన్ లో అవకతవకల ఆరోపణలతో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సూచనతో తెలంగాణ హైకోర్టు ఫలితాలు రద్దు చేసింది. 14 ఏళ్లు పూర్తైనా గ్రూప్-1 నియామకాలు ఒక్కసారి జరగలేదు. ఇలాంటి పరిస్థితుల్లో సింగిల్ బెంచ్ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలు రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ ఆన్సర్ సీట్లు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. జనరల్ ర్యాంకింగ్స్ విషయంలోనూ తప్పిదాలు జరిగాయన్న ఆరోపణల్లో నిజం లేదు" అని ఏజీ సుదర్శన్ రెడ్డి హైకోర్టు డివిజన్ బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు.

**ఆధారాలు లేవని సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టు స్టే...**

పరీక్ష నిర్వహణలో ఏమైనా మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు జరిగాయా అని హైకోర్టు సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అడిగారు. కొందరిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేదని, ఏపీలో గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా సెలక్ట్ అయ్యారని ఏజీ తెలిపారు. పురుషులకు వాష్‌రూమ్‌లు లేవన్న కారణంగా రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే సెంటర్ కేటాయించినట్లు చెప్పారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్ల జారీని తప్పుబట్టారని సీజేకు తెలిపారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. తప్పు పట్టేందుకు కారణాలు లేవని, సాక్ష్యాలు లేవని నిర్ధారించుకున్నాక డివిజన్ బెంచ్ నియామకాలకు అడ్డంకులు తొలగించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే ఇవ్వడంతో అటు టీజీపీఎస్సీకి, ఇటు గ్రూప్ 1 ర్యాంకర్లకు ఉపశమనం కలిగింది. దసరా పండుగ సమయంలో గ్రూప్ 1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు డివిజన్ బెంచ్ తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణకు వాయు'గండం'

మొదటి పేజీ తరువాయి

పేర్కొంది. బుధ, గురువారాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎల్లుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇవాళ మంచిర్యాల నిర్మల్ నిజామాబాద్ జయశంకర్ భూపాలపల్లి ములుగు నల్గొండ సూర్యాపేట మహబూబాద్ వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాలకు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. రేపు ఆదిలాబాద్ కొమరం భీం ఆసిఫాబాద్ మంచిర్యాల నిర్మల్ నిజామాబాద్ పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి ములుగు భద్రాద్రి కొత్తగూడెం మహబూబాద్ వరంగల్ హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఎల్లుండి నిర్మల్ నిజామాబాద్ వికారాబాద్ సంగారెడ్డి మెదక్ కామారెడ్డి మహబూబ్నగర్ జిల్లాలకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ మహబూబ్నగర్ హైదరాబాద్ తోపాటు రంగారెడ్డి భద్రాద్రి కొత్తగూడెం సిద్దిపేట యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. వరదలో కొట్టుకుపోయిన ఆటో, ద్విచక్రవాహనాలు : గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వర్షాల కారణంగా రహదారులు జలమయం అవుతున్నాయి. రహదారిపై భారీగా వర్షపు నీరు చేరి వాహనదారుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరటంతో దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వరద ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్?ఎంసీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టింది. ఈ నెల 22న కురిసిన వర్షాలకు బంజారాహిల్స్ రోడ్ నంబర్? 10లోని జారానగర్ కుంటను వరద ముంచెత్తింది. జారానగర్ కుంటలో పలు వాహనాలు కొట్టుకుపోయాయి. బంజారాహిల్స్ పరిధి హకీంపేటలో భారీగా వరద నీరు చేరింది. వరదలో ఆటో, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. వరద పోటెత్తడంతో వ్యాన్ డ్రైవర్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొట్టుకుపోతున్న వ్యాన్‌ను అతి కష్టం మీద డ్రైవర్ బయటకు తెచ్చారు. బంజారాహిల్స్ పరిధి హకీంపేటలో వరద ధాటికి గోడ కుప్పకూలింది. హకీంపేటలో వరద ధాటికి విద్యుత్ స్తంభం నేలకూలింది.

## సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్‌లు అజ్ఞానులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

'ఉత్తమ్ కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు. కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు. మరి రేవంత్ రెడ్డి 18.06.2025 నాడు ఏమన్నడు కృష్ణా బేసిన్ మీద 500 టిఎంసీలకు బ్లాంకెట్ ఎన్ ఓ సీ ఇవ్వండి, ఆ తర్వాత ఏ ప్రాజెక్టులైన కట్టుకోండి అని చంద్రబాబుకు ఆఫర్ ఇచ్చిండు. మొన్న సెప్టెంబర్ 13న జరిగిన నీటి పారుదల శాఖ సమీక్షలో ఇదే ముఖ్యమంత్రి ఏమంటడు.. కృష్ణా జలాల్లో 904 టీఎంసీల వాటా సాధించి తీరాలె అంటడు. ఉత్తం ఏమో 763 టిఎంసీల రైట్ షేర్ అంటడు, ముఖ్యమంత్రి ఏమో ఓ సారి 500 టీఎంసీ అంటడు. ఓసారి 904 టీఎంసీలు అంటడు .పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు'అని మాజీమంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉంది.ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్ట్? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారు'అని మాజీమంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు.'కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిశారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు.. డబ్బా కొడుతున్నడు ఉత్తం. ఇప్పుడు వీళ్లు ఏం అంటున్నరు ఓసారి 500, ఓసారి 763, ఓసారి 904 టీఎంసీలు మా వాటా అంటున్నరు. పూటకో మాట ఘడియకో లెక్క. ఒక బాధ్యత లేదు, రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టి లేదు'అని మాజీమంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు.

**ద్రోహం చేసినోళ్లే సుద్దులు చెప్తున్నారు...**

'ద్రోహం చేసినోళ్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ.ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఉత్తం ఏమంటారు..512:299 నీటి వాటాను బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిందట. చారిత్రక అన్యాయాన్ని సరి చేస్తున్నరట. ఛీ నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు. ముఖ్యమంత్రి అంతే నీళ్ల మంత్రి కూడా అంతే'అని మాజీమంత్రి హరీశ్ రావు విరుచుకుపడ్డారు.'299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా. లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? కృష్ణాలో 299:512 వాటా ఇచ్చి, తెలంగాణ తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. 18.10.2013 నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీకి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని అందులో క్లియర్ గా ఉంటుంది' అని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హాక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు' అని తీవ్రస్థాయిలో మాజీమంత్రి హరీశ్ రావు మండిపడ్డారు.'2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. ఇప్పుడున్న మీ అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా అందులో సంతకం పెట్టిండు.కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. 14 జూలై 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం'అని మాజీమంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు.తెలంగాణకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోంది

## రైల్వే ఉద్యోగులకు దీపావళి బోనస్

మొదటి పేజీ తరువాయి

పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. గత సంవత్సరాల్లోనూ ఇలాంటి బోనస్‌లు ప్రకటించినప్పటికీ, ఈసారి మొత్తం మొత్తం పెరిగినట్లు కనిపిస్తోంది. ఈ నిర్ణయం దాదాపు 11 లక్షల కుటుంబాలకు ఆర్థిక ఊరటను అందిస్తుందని అంచనా వేస్తున్నారు. బిహార్‌లో రైల్వే వ్యవస్థను బలోపేతం చేయడానికి మంత్రివర్గం మరో ముఖ్య నిర్ణయం తీసుకుంది. భక్తియార్‌పూర్ నుంచి రాజగిరి-తిలైయా వరకు రైల్వే లైన్‌ను డబుల్ లైన్‌గా మార్చడానికి రూ.2,192 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం సింగిల్ లైన్‌గా ఉన్న ఈ మార్గం సామర్థ్యం పరిమితంగా ఉంది. డబుల్ లైన్ పూర్తయిన తర్వాత రైలుల ప్రయాణ వేగం, సామర్థ్యం పెరుగుతాయని మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు ఈ ప్రాజెక్ట్ బిహార్‌లోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ అందిస్తుంది, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది. ప్రాజెక్ట్ పూర్తయ్యేందుకు 2-3 సంవత్సరాలు పట్టవచ్చు. బిహార్‌కు మరో బహుమతిగా, NH-139W హైవేలో సాహెబ్‌గంజ్-అరేజాజ్-బేతియా భాగాన్ని హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో నిర్మించడానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. మొత్తం పొడవు 78.942 కిలోమీటర్లు, ఖర్చు రూ.3,822.31 కోట్లు. ఈ ప్రాజెక్ట్ ద్వారా బిహార్‌లోని మూడు జిల్లాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడుతుంది, వాహన రవాణా సులభతరం అవుతుంది. హైబ్రిడ్ మోడ్‌లో ప్రైవేట్-పబ్లిక్ పార్ట్నర్‌షిప్ ద్వారా నిర్మాణం జరుగుతుంది, దీనివల్ల ఖర్చు తగ్గుతూ వేగం పెరుగుతాయి. ఈ రోడ్డు పూర్తయిన తర్వాత స్థానిక ఆర్థిక వ్యవస్థకు, వ్యాపారాలకు ఊరట కలుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే దేశవ్యాప్తంగా షిప్‌బిల్డింగ్, మెరైన్ ఫైనాన్సింగ్, దేశీయ సామర్థ్యాన్ని పెంచడానికి రూ. 69,725 కోట్ల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఈ ప్యాకేజీ ద్వారా భారతదేశం షిప్ బిల్డింగ్ రంగంలో ప్రపంచ స్థాయి సామర్థ్యాన్ని సాధించడానికి సహాయపడుతుంది. మెరైన్ ఫైనాన్సింగ్‌కు ప్రోత్సాహం, దేశీయ షిప్‌యార్డుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టి ఈ ప్యాకేజీలో చేర్చారు. భారత మెరైటైమ్ ఎకానమీని బలోపేతం చేస్తూ, ఎగుమతులను పెంచుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ ప్యాకేజీ ప్రయోజనాలు ముఖ్యంగా కోల్‌కతా, ముంబై, చెన్నై వంటి తీర పట్టణాల్లో ఉపాధి పెరగడానికి ఉపయోగపడతాయి.

# చంద్రబాబు, రేవంత్ ఇద్దరూ దోషులే

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



చంద్రబాబుతో సహా ఇతర నేతలపై కేసులు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణను చేపట్టాలని కోరారు. 2016లో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి తనను పిలిపించి ఓటుకు నోటు గురించి వివరించారని, ఓ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేను ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరో పార్టీకి ఓటు వేసేలా ఒప్పించాలని చెప్పారన్నారు. అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌కు రూ.5 కోట్లు ఇచ్చి తమకు అనుకూలంగా ఓటు వేసేలా ఒప్పించాలని తనను ప్రోత్సహించి నేరం చేపించారని కీలక విషయాలు వెల్లడించారు. ఓటుకు నోటు కేసులో నిందితుడు మత్తయ్య తన పాత్రను అంగీకరించి, ఒప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తప్పులను ఒప్పుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలను రద్దు చేయాలని, ఈ కేసుకు సంబంధించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తన లేఖలో కోరారు.

అప్పటి తెలంగాణ ప్రభుత్వం ఓటుకు నోటు కేసు నమోదు చేసినందుకు ప్రతిగా అప్పటి ఏపీ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ కేసు పెట్టిందన్నారు. ఈ అంశాన్ని తెలంగాణ తరఫున వాదించిన లాయర్ మేనక గురుస్వామి సుప్రీంకోర్టులో ప్రస్తావించకపోవడం విచారకరం అన్నారు. అందుకే తుది తీర్పు ఇచ్చే ముందు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మత్తయ్య విజ్ఞప్తి చేశారు. మత్తయ్య తన లేఖలో కీలకంగా మరో విషయాన్ని ప్రస్తావించారు. "ఈ కేసులో చంద్రబాబు, నారా లోకేశ్, టీడీపీ నాయకులు, అప్పటి ఏపీ ప్రభుత్వంలో పనిచేసిన పోలీసు అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగం, న్యాయవాదుల పేర్లను సైతం ఎఫ్ఐఆర్‌లో చేర్చాలి. చట్టప్రకారం కేసులు నమోదు చేయాలి. నన్ను అరెస్టు చేసినట్టుగానే వారినీ అరెస్టు చేసి, నన్ను ప్రేరేపించిన వారి పాత్రను పూర్తిగా విచారించి, కఠినంగా శిక్షించాలి. ప్రజాప్రతినిధుల ఓట్లను డబ్బు, పదవుల ఆశ చూపి కొనుగోలు చేయకుండా చూడాలని' కోరారు.

**రేవంత్‌ను సీఎం పదవి నుంచి తప్పించాలి...**

ఓటుకు నోటు కేసులో తనను, ఇతర నిందితులతోపాటు విచారించాల్సిందిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరుతూ రాసిన లేఖలో జెరూసలేం మత్తయ్య కొన్ని కీలక డిమాండ్లు చేశారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని పదవి నుండి తప్పించాలి. కేసులో కీలకంగా ఉన్న వేంనరేందర్‌రెడ్డి, వేంకీర్తన్‌రెడ్డి, ఉదయ్‌సింహ వంటి వ్యక్తులు ప్రభుత్వ పదవుల్లో కొనసాగుతున్నారు. కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశముంది కనుక వీరిని వెంటనే తమ అధికారాల నుంచి తొలగించాలి. ముఖ్యంగా రేవంత్‌రెడ్డిని సీఎం పదవి నుండి తప్పించాలి.

**చంద్రబాబు, లోకేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరపాలి...**

చంద్రబాబు సెల్‌ఫోన్, కాల్ రికార్డులు, వాయిస్ ఫోరెన్సిక్ రిపోర్ట్, అలాగే పట్టుబడిన 50 లక్షల నగదు ఘటన, ఆ డబ్బును ఎవరు సమకూర్చారనే అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలి. తనను తెలంగాణ ఏసీబీకి అప్పగించకుండా, విజయవాడకు బలవంతంగా తరలించి అజ్ఞాతంలో ఉంచడం దారుణం. లోకేశ్, కిలారి రాజేశ్, రేవంత్ అనుచరుడు జిమ్మీబాబు నన్ను రహస్య ప్రాంతానికి తరలించారు. అప్పటి ఏపీ ఇంటెలిజెన్స్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, డీజీపీ, టాస్క్‌ఫోర్స్ బృందాలు, ఇతర ఎమ్మెల్యేలు, క్యాబినెట్ మంత్రులంతా ఈ కుట్రలో భాగం. కనుక వీరందరినీ కేసులో నిందితులుగా చేర్చాలి. నాపై ఒత్తిడి తెచ్చి కేసీఆర్, కేటీఆర్‌లపై విజయవాడ సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌లో ఫోన్ ట్యాపింగ్ ఫిర్యాదు చేయించారు. వ్యక్తిగతంగా స్టీఫెన్సన్‌ను కలిశానని బలవంతంగా స్టేట్‌మెంట్ రాయించారు. తెల్లపేపర్లపై సంతకాలు తీసుకున్నారు. భార్యకు నామినేటెడ్ పదవి, పిల్లల చదువకు సాయం చేస్తామని చెప్పి కోర్టులో 164 పిటిషన్ వేశారు. ఈ వ్యవహారంలో టీడీపీ న్యాయవాదులు కనకమేడల, దమ్మాలపాటి, అప్పటి అడ్వకేట్ జనరల్‌లు పాత్రపై విచారణ జరిపించాలి. కేసును విచారించిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి శివశంకర్‌ను నిందితుడిగా చేర్చాలి. కేసులో ఉన్న సాక్ష్యాధారాలను పూర్తిగా పరిశీలించకుండా, ఇన్‌కెమెరా విచారణల ద్వారా న్యాయాన్ని తప్పుదారి పట్టించారు. శివశంకర్ రిటైర్ అయిన తర్వాత ఆయనను తెలంగాణ పోలీస్ విజిలెన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమించారు. టీఆర్ఎస్ పార్టీపై జరిగిన కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నాను. అధికారంలోకి వచ్చిన పార్టీని డబ్బు ఆశ చూపి కూలదోయాలని ప్రయత్నించడం దారుణం. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిన అందరిపై చర్యలు తీసుకోవాలి.

**అప్రూవర్‌గా గుర్తించండి సార్..**

తాను కోర్టుకు సమగ్ర సహకారం అందించేందుకు సిద్ధమని, సాక్షిగా ఉన్న నన్ను అప్రూవర్‌గా గుర్తించండి. కేసు వివరాలు వెల్లడించేందుకు రెడీగా ఉన్నాను. 'పార్టీ ఇన్ పర్సన్' పిటిషన్ దాఖలు చేసినా, సుప్రీంకోర్టులో నా మాట చెప్పే అవకాశం కల్పించలేదు. ఈ కేసును సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పర్యవేక్షణలో విచారణ చేయాలని ఆదేశాలు ఇవ్వాలి. లేకపోతే ఏపీ, తెలంగాణలో కాకుండా ఢిల్లీ హైకోర్టులోనైనా విచారణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని' సీజేఐ బీఆర్ గవాయ్‌కి రాసిన లేఖలో నిందితుడు మత్తయ్య విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో కోకాకోలా కొత్త ప్లాంట్

మొదటి పేజీ తరువాయి

ట్రాన్స్మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్ గేర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుండగా, కోకా-కోలా ఇండియా కూడా తెలంగాణలో పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టడానికి అంగీకరించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకారం, మూడు ప్రధాన కంపెనీలు రూ.3,745 కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించాయి. దీని వలన యువతకు 1,518 ఉద్యోగాలు లభిస్తాయి. కోకా-కోలా రూ.2,398 కోట్లు పెట్టుబడి పెడుతుంది, 600 కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది. జేఎస్‌డబ్ల్యూ కంపెనీ రూ.785 కోట్లు పెట్టుబడి పెడుతుంది, 364 ఉద్యోగాలను సృష్టిస్తుంది. తోషిబా రూ.562 కోట్లు పెట్టుబడి పెట్టనుంది, దీని ద్వారా 554 మంది యువతకు ఉపాధి లభిస్తుంది. కోకాకోలా పెట్టుబడి మామిడి, నారింజ రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుందని, అలాగే ఉద్యానవన రంగాన్ని ప్రోత్సహిస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. అనేక పండ్ల ఆధారిత పానీయాల్లో కీలకమైన మామిడి, నారింజకు స్థిరమైన డిమాండ్‌తో కోకాకోలా ఫెసిలిటీ స్థానిక రైతులకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని కంపెనీ వెల్లడించింది. మరోవైపు జేఎస్‌డబ్ల్యూ యూఏవీ లిమిటెడ్ మహేశంలో డ్రోన్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుంది. కొత్త పెట్టుబడులకు సంబంధించిన అవగాహన ఒప్పందాల(ఎంఓయు) నిబంధనలను కూడా క్యాబినెట్ సబ్-కమిటీ సమీక్షించింది. దావోస్, ఇతర దేశాలకు చెందిన ప్రముఖ కంపెనీలు కూడా తెలంగాణలో పెట్టుబడులు పెట్టే ప్రణాళికలను ప్రకటించాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.




# ఒంటరి వృద్ధ మహిళ గొలుసు దోపిడీ

## 3 గంటల్లో నిందితురాలు పట్టుబడిన ఘటన

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

నాగోల్ పోలీస్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బుల్ జానీ వివరాల ప్రకారం.. నాగోల్ ఆనంద్‌నగర్ రోడ్ నెంబర్ 4లో నివసిస్తున్న ధూళిపాళ ధనలక్ష్మి (65) ఒంటరిగా జీవనం సాగిసున్నారు. ఈ రోజు ఉదయం సుమారు 10 గంటల సమయంలో, మొఖానికి ముసుగు ధరించి వచ్చిన ఒక గుర్తు తెలియని మహిళ ఇంట్లోకి ప్రవేశించింది. వంటగదిలో పనులు చేస్తూ ఉన్న ధనలక్ష్మి మెడలోని ఒక తులం బంగారు గొలుసు లాక్కొని, ఆమె నోటికి ప్లాస్టర్ వేసి అక్కడి నుంచి పారిపోయింది. భయాందోళనకు గురైన బాధితురాలు ఇంటి బయటకు వచ్చి స్థానికులకు విషయం తెలియజేయగా, వెంటనే నాగోల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఫిర్యాదు స్వీకరించారు. అనంతరం నాగోల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది & సీసీఎస్ ఎల్బీనగర్ పోలీసులు సంయుక్తంగా సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. అత్యంత వేగంగా విచారణ జరిపిన పోలీసులు కేవలం మూడు గంటల్లోనే నిందితురాలి గుర్తింపు చేశారు



## భవాని ఫౌండేషన్ 98,99 ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు

చౌటుప్పల్ విశాల భారతి: మండలం మల్కాపూర్ గ్రామంలో భవాని ఫౌండేషన్ 98-99 ఆధ్వర్యంలో నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.బుధవారం మహిళలు కుంకుమర్చన ఘనంగా నిర్వాహించారు.తదనంతరం అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అమ్మ వారు అన్న పూర్ణాదేవి అవతారం లో దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈడుద్దుల ఇంద్రసేన,ముదిగొండ వెంకటేష్,ఉదరి మహేందర్,రేగిషితుల రంగయ్య,బండారు లింగస్వామి,సుక్క కృష్ణ,ఈడుద్దుల మహేందర్,బండారి పొన్ని,ఎల్లంకి బాలు,నార్లకొండ ఐలయ్య,ఎండి అంజాద్,ఈడుద్దుల ప్రేమ్ కుమార్, సులోచన, వనజ,ముదిగొండ పారిజాత,అఖిల,శ్రవ్య, కర్ణ,అనురాధ,నవ్య తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్తంగా పీజీ డిప్లమా కోర్స్ ప్రారంభం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎయూ) బుధవారం నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్ మెంట్ ( ఎన్ఐపిహెచ్ఎం) తో ఒక కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాజేంద్రనగర్ పి జెటీఎయూ పరిపాలన భవనంలోని ఉపకులపతి చాంబర్ లో జరిగిన సమావేశంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఎన్ఐపిహెచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ లు పరస్పరం అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు సంయుక్తంగా ఒక ఏడాది కాల పరిమితి కలిగిన పీజీ డిప్లమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ కోర్స్ ను పంటల ఆరోగ్య యజమాన్యంలో నైపుణ్యాభివృద్ధి తో కూడిన అంశాలతో ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా రూపొందించి ప్రారంభిస్తున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ ఒప్పందం జరగడం చాలా శుభ పరిణామమని అని జానయ్య అభివర్ణించారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కుదుర్చుకునే ఒప్పందాల వల్ల రైతులు, విద్యార్థులు, బోధన సిబ్బందికి అత్యంత ప్రయోజనం కలుగుతుందని ఆయనన్నారు. తమ విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా పేరుగాంచిన కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ, వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలతో కూడా ఒప్పందం కుదుర్చుకొందని వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, గ్రామీణ యువతకు ఒక నెల, మూడు నెలల వ్యవధితో స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నట్లు జానయ్య వివరించారు. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి గ్రామీణ యువతను సిద్ధం చేసేందుకు నైపుణ్యాభివృద్ధి కల్పించి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు అందించే విధంగా ఈ స్వల్పకాలిక శిక్షణ ఇవ్వనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, ఎన్ఐపిహెచ్ఎం రిజిస్ట్రార్ కుర్రా శ్రీనివాస్, విశ్వవిద్యాలయం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో దసరా పూజా

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో హయత్‌నగర్ గ్రామ పెద్దలు, నేతాజీ యువజన సంఘం సభ్యులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ది ప్లైకనా కార్నివల్ సీజన్లో 4 లో పాల్గొన్న ఉప్పల

**ఎల్బీనగర్, విశాలభారతి :**




నాగోల్ ఓ ప్రైవేట్ కన్వెన్షన్ నాగోల్ లో జరిగిన ది ప్లైకనా కార్నివల్ సీజన్లో 4 దసరా ఎడిషన్ లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు.ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన అన్నారు. ఇలాంటి స్టాల్ లు ఏర్పాటు చేసిన పావని, సరిత, వినా ఎందరికో ఆదర్శంగా నిలిచారు అని ఆయన అన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్ లను జ్యువలరీ నీ పరిశీలించారు.ఫ్యాషన్ రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపు దయానంద్ , శరత్ రిషి, మహేందర్ , దిల్ షుక్ నగర్ సాయిబాబా ట్రస్ట్ మెంబర్ వణం యాదయ్య , అశోక్ జైని తదితరులు పాల్గొన్నారు.



## అమెరికా పర్యటనలో ఎంపీ చామల

**వలిగొండ, విశాలభారతి:**

పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా న్యూజెర్సీలో జరిగిన భారతీయ కమ్యూనిటీ సమావేశంలో పాల్గొన్నారు. సముద్ర ఇండియన్ రెస్టారెంట్ యజమాని మాంగేశ్ కె.సి. ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో ఎర్నాకులం ఎంపీ హిబి ఈడెన్, టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ వై. ఎలమా రెడ్డి, ఎన్నారై సెల్ సభ్యులు, అనేకమంది భారతీయ ప్రవాసులు పాల్గొన్నారు. సమావేశంలో భారతీయ కమ్యూనిటీకి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిగాయి. ప్రవాస భారతీయులు స్వదేశం పట్ల చూపుతున్న అనురాగం, సహకారం, ఆతిథ్యానికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.




## యాంటీ రాగ్గింగ్ అవగాహన కార్యక్రమం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రేయస్ ఇంజనీరింగ్ కాలేజీలో బుదవారం యాంటీ రాగ్గింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్బీ నగర్ డివిజన్ ఏసీపీ కృష్ణయ్య గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ - జూనియర్ విద్యార్థులను శారీరకంగా, మానసికంగా లేదా ఆర్థికంగా వేధించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు.అలాగే రాగ్గింగ్ వంటి సంఘటనలు ఎదురైన సందర్భంలో వెంటనే యాంటీ రాగ్గింగ్ కమిటీ లేదా యాంటీ రాగ్గింగ్ స్క్వాడ్‌కి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.

# అక్రమార్కులతో అధికారుల కుమ్మక్కు!

**కాటేదాన్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు**

**నోటీసులు ఇచ్చి సీజ్ చేసిన తర్వాత తిరిగి పనులు.. ఆపై నిర్మాణాలు పూర్తి**

**ఉల్టా అక్రమార్కులకి వత్తాసు పలుకుతున్న యంత్రాంగం**

**లక్షల్లో దండుకుంటున్న ఐలా అధికారులు**

**రాజేంద్రనగర్, విశాలభారతి :**



ఐలా' అధికారులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. కాటేదాన్ ఇండస్ట్రియల్ ఏరియాలో నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా నిర్మాణాలు వెలుస్తున్న ఎప్పటికప్పుడు అడ్డుకోవలసిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఒక్కో నిర్మాణదారుడి నుంచి లక్షల్లో దండుకొని చేతులు ముడుచుకొని కూర్చుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం కాటేదాన్ పారిశ్రామిక వాడలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు. కానీ అక్రమార్కులు దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాల్సిన ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాటేదాన్ పారిశ్రామిక వాడలో కొన్ని రోజుల క్రితం నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న పలు నిర్మాణాలకు ఐల అధికారులు నోటీసులు జారీ చేశారు. అందులో కొన్నింటిని సీజ్ చేశారు. అక్రమార్కులు వెళ్లి ఐల అధికారులతో సెటిల్మెంట్ చేసుకున్నారనే విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో ఎం జరిగిందో ఏమో సీజ్ చేసిన నిర్మాణం తిరిగి దర్జాగా పనులు చేసి అక్రమార్కులు పూర్తి చేశారు. దీనిని బట్టి ఎలా అధికారులు ఏ విధంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అక్రమ నిర్మాణదారుల నుంచి భారీగా డబ్బులు దండుకున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఒక్కో నిర్మాణ దారుణం నుంచి ఐల అధికారులు లక్షల్లో డబ్బులు తీసుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవలసిన ఉన్నతాధికారులు కూడా అక్రమార్కులతో కుమ్మక్కు అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి.



## చిన్నారులకు పౌష్టికాహారన్నీ అందించాలి

**అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా**

**మేడ్చల్, విశాలభారతి:**

చిన్నారులకు పరిశుభ్రమైన,రుచికరమైన ఆహారాన్ని అందించాలని,ఆట పాటలతో చదువు నేర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు.పోషన్ భీ పడాయి భీ ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శామీర్ పేట మండంలలోని ఆలియాబాదు అంగన్ వాడీ సెంటరును మంగళవార్ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆట పాటలను చూస్తూ సంతోషం వ్యక్తం చేసారు.అనంతరం వంట సామాగ్రిని పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శారద,అంగన్ వాడీ టీచర్ చిన్నారులు పాల్గొన్నారు.



## ఆరోగ్య బ్రాండ్లను ప్రారంభించిన ఓనస్ రోబోటిక్ హాస్పిటల్

**మేడిపల్లి, విశాలభారతి:**

ఆధునిక రోబోటిక్ ఆరోగ్య సంరక్షణలో అగ్రగామిగా ఉన్న ఒనస్ రోబోటిక్ హాస్పిటల్ లో బుధవారం ఉప్పల్ క్యాంపస్లో నాలుగు కొత్త ప్రత్యేక ఆరోగ్య బ్రాండ్లను ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవానికి మాజీ రాజ్యసభ సభ్యులు మరియు మాజీ PCC అధ్యక్షులు వి హనుమంతరావు హాజరై, ఈ సెంటర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు కూడా పాల్గొన్నారు. డా. బాలరాజు నాయుడు, వ్యవస్థాపకుడు & మేనేజింగ్ డైరెక్టర్, ఒనస్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్బీ డా. రాజశేఖర్ పప్పు, రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్, డా. తేజస్వి రావు. ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్: డా. శ్రీధర్ జక్కెపల్లి, స్పైన్ సర్జన్ మరియు డా. పి. రవి కిరణ్, జనరల్ ఫిజీషియన్ %ఢ% దయాబెటాలజిస్ట్, ఈ సందర్భంగా డా. బాల రాజు నాయుడు మాట్లాడుతూ"ఈ నాలుగు కొత్త ప్రత్యేక బ్రాండ్ల ద్వారా ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్ సమాజంలోని పెరుగుతున్న ఆరోగ్య అవసరాలను తీర్చడానికి ముందుకు వస్తోంది. న్యూరో కేర్, డయాబెటిక్ ఫుట్ మేనేజ్ మెంట్, రోబోటిక్ ఫిజియోథెరపీ మరి యు రీజెనరేటివ్ జాయింట్ కేర్ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించడమే మా లక్ష్యం. ఉప్పల్ ప్రజలకు ప్రపంచ స్థాయి చికిత్స అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము అని తెలిపారు.

# చిన నాటి మిత్రునికి ఆర్థిక సహాయం



**తిరుమలగిరి, విశాలభారతి:**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన 1988-89 బ్యాచ్ పదవ తరగతి మిత్రుడు ఆవనగంటి యాదగిరి ఇటీవల మృతిచెందగా అందరూ కలిసి 22 వేల రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం నాడు మృతుని కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు యాదగిరి కుటుంబానికి తా మంత కలిసి ఆర్థిక సాయం అందజేశామణి తెలిపారు యాదగిరి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో గిలకత్తుల వెంకన్న గౌడ్ చేను శ్రీనివాస్ తునికి పాటీ రాంబాబు , నాగుల గాని లక్ష్మయ్య గిరి గౌడ్ మూడ వెంకన్న మద్దెల మహేష్ సంజీవ రెడ్డి మూల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రక్షకభటుల ఆరోగ్య సేవా కార్యక్రమం

**ఏసీపి మధుసూదన్ రెడ్డి,సిఐ మన్మధకుమార్**

**చౌటుప్పల, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని స్థానిక రక్షక భటుల కార్యాలయంలో ఏసీపీ మధుసూదన్ రెడ్డి,సిఐ మన్మధ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బందికి సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ హెూమియో వ్యాధి నివారణ ఔషదాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ,వర్షకాలంలో అంటూవ్యాధులు ప్రబలకుండా పోలీసులు ఆరో గ్య ఉంటేనే తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తారని అయన అన్నా రు.ముఖ్యంగా శరీరంలో కోలేస్ట్రాల్ ఎక్కువ ఉండడం చేత గుండె జబ్బులు వస్తాయని,ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు చేసుకోవాలని అవగా హన కల్పించారు.కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నోవెల్ సిడ్ వారి అంజలి రకం సోయాతో అధిక దిగుబడులు

**ఆర్మూర్, విశాలభారతి:**

నోవేల్ సీడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన అంజలి రకం సోయాబీన్ తో అధిక దిగుబడులు సాధించవచ్చు అని కంపెనీ యాజమాన్యం తెలిపారు. బుధవారం నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలో ని వన్నెల్( కే)గ్రామానికి చెందిన మద్ది రమేష్ వ్యవసాయంలో సాగుచేసిన అంజలి రకం సోయాబీన్ పంటను పరిశీలించారు. ఈ రకం ఎకరానికి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు. అధిక వర్షాలను సైతం తట్టుకొని రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉండి చీడపీడలు ఆశించకుండా కాపాడుతుందని అన్నారు. అధిక దిగుబడినిచ్చే తెగుళ్లను తట్టుకునే మరియు స్థానిక వాతావరణానికి అనువైన సోయాబీన్ అంజలి రకం రైతులు సాగు చేసి అధిక దిగుబడులను పొందాలని బిజినెస్ హెడ్ విజయ్ కుమార్ రైతులకు సూచించారు. మొక్కలకు అధిక ఖాతా రావడంతో దిగుబడి ఆశించిన మేరకు వస్తుందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోవే ల్ సిడ్ బిజినెస్ హెడ్ విజయ్ కుమార్, ప్రదీప్ గుప్తా, టీఎం ఎన్ కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిఎస్ఓగా బి శ్రీనివాసులు

**మేడ్చల్,విశాల భారతి :**

మేడ్చల్ జిల్లా డిఎస్ఓగా బుధవారం బి శ్రీనివాసులు ఛార్జ్ తీసుకున్నారు.ఛార్జ్ తీసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.రంగా రెడ్డి జిల్లా డి ఎస్ ఓ గా ఉన్న కే శ్రీనివాసులు మేడ్చల్ జిల్లాకు గత రెండు సంవత్సరాల నుండి ఇంచార్జీగా ఉన్నారు.బి శ్రీనివాసులు పెద్దపల్లిలో విధులు నిర్వహించారు.



# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

**తొర్రూరు, విశాలభారతి:**

ఇల్లు లేని నిరుపేదలు 6 రోజులుగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోపాల గిరి రోడ్డులో బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న మహిళల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బొల్లం మమత మాట్లాడుతూ వంద రోజులుగా రెండు పడక గదుల ఇండ్లను కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు పూర్తి చేసిన ఇండ్లను పంచకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. ఆరు రోజులుగా



బతుకమ్మ పండుగను మహిళలు ఇంటి దగ్గర జరుపుకోకుండా డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నిరసన తెలుపుతుంటే దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు వెంటనే ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. దేశంతో పాటు రాష్ట్రంలో కూడా మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు నిలుపుదల చేసేలా ప్రత్యేక చట్టాలు తీసుకురావడమే కాకుండా పకడ్బందీగా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం చదువుకోనిద్దాం పురుషులతో సమానంగా ఆడపిల్లలను పెంచే విధంగా ప్రభుత్వాలు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, జిల్లా కమిటీ సభ్యులు తిరువూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మర్క సాంబయ్య, జమ్మల శ్రీనివాస్, కొమ్మనబోయిన యాకయ్య, గడ్డలపల్లయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# ఇన్లెట్ ఫ్లోకి అనుగుణంగా పైప్‌లైన్ ఏర్పాటు చేయాలి

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

నగరంలో కురిసిన భారీ వర్షాల కారణంగా హయత్‌నగర్ పాత జాతీయ రహదారి మార్గంలో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్‌లైన్ మాన్‌హోల్ కుంగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "వనస్థలిపురం బి.ఎన్.రెడ్డి నుంచి వచ్చే భూగర్భ డ్రైనేజ్ మొత్తం ఈ మార్గం గుండా వస్తోంది. అయితే ఇన్లెట్ ఫ్లోకి అనుగుణంగా పైప్‌లైన్ లేకపోవడంతో వర్షాలు పడినప్పుడల్లా ట్రంక్‌లైన్ మాన్‌హోల్స్ ధ్వంసమవుతున్నాయి. ఫలితంగా హయత్‌నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని తెలిపారు,ఇటీవల జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కూడా ఈ మాన్‌హోల్‌ను పరిశీలించినట్లు గుర్తుచేశారు. కనుక అధికారులు ఇప్పటికైనా ఇన్లెట్ ఫ్లోకు తగ్గట్లు కొత్త ట్రంక్‌లైన్ పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో పాటు, కూలిపోయిన మాన్‌హోల్‌ను అత్యవసరంగా మరమ్మతు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కోట్లు విలువచేసే పార్క్ స్థలం కబ్జా

### కోర్టును ఆశ్రయిస్తున్న ప్రతాప్ సింగ్..

**మేడిపల్లి, విశాలభారతి:**

కోట్లు విలువచేసే పార్కు కబ్జాను అడ్డుకోవాలని కమిషనర్కు వినతి పత్రం ఇచ్చారు, పూర్తి వివరాల్లోకి వెళితే,,, పీర్జాదికూడా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓం విహార్ కాలనీలో సుమారు 700 గజాల స్థలాన్ని పార్కు పక్కనే నివసిస్తున్న ప్రతాప్ సింగ్ కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నాడని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శుల.ు గుండెబోయిన అయోధ్య యాదవ్, బుచ్చిరెడ్డి, మాట్లాడుతూ 2018లో ఏర్పాటు చేసుకున్న కమిటీలో తాను అధ్యక్షునిగా కొనసాగుతూ ఇప్పటివరకు కమిటీ నిబంధనల ప్రకారం ఎలాంటి నిబంధనలు పాటించకుండా,కమిటీ సభ్యులను సంప్రదించకుండా తానే అధ్యక్షున్ని



అంటూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఉన్నాడు. గతంలో ఇదే కాలనీ పార్కు స్థలాన్ని కాపాడాలని అతనే మున్సిపల్ అధికారులకు వినతి పత్రం ఇచ్చి. ఇప్పుడు తానే కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నాడు, పారుకు స్థలం తనకు దక్కకపోవడంతో కోర్టులను ఆశ్రయిస్తున్నాడని మండిపడ్డారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సంగారెడ్డి, వీరారెడ్డి, బిక్షపతి గౌడ్, కొండలరావు, శ్రీనాథ్ గౌడు, నరసింహమూర్తి, కాలనీవాసులు పాల్గొన్నారు.



# 2 వేల కిలోల నల్ల బెల్లం పట్టివేత

**తొర్రూరు, విశాలభారతి:**

గుడుంబా తయారీకి వినియోగించే నిషేధిత నల్లబెల్లం అక్రమంగా తరలిస్తుండగా ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు.ఈ ఘటన మండలంలోని హరిపిరాల శివారులో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కే. నాగయ్య,సిహెచ్ నాగేశ్వరరావు, ఎక్సైజ్ సీఐ బూస అశోక్ ల ఆధ్వర్యంలో తనిఖీ కొనసాగింది.ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపిన వివరాల మేరకు.విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని హరిపిరాల శివారులో ఎక్సైజ్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. డీసీఎం వాహనం అనుమానస్పదంగా కనిపించగా ఆపి తనిఖీ చేయగా 40 సంచుల్లో 2 టన్నుల (2 వేల కిలోలు) నల్ల బెల్లం , 3 సంచుల్లో 75 కిలోల పటిక, 40 లీటర్ల నాటు సారా లభ్యమైంది.రవాణాకు వినియోగించిన డీసీఎం వ్యాన్, టాటా జెస్ట్ కారును సీజ్ చేసారు. నిందితులు కొత్తపల్లి సైదయ్య, గుగులోతు సురేష్, ఇస్లావత్ విజయ్ లపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి నాగయ్య మాట్లాడుతూ సారా తయారీకి వినియోగించే బెల్లం,ఇతర ముడి పదార్థాల క్రయవిక్రయాలు, రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



# విజయవంతమైన విలిన సభ

**బయ్యారం విశాలభారతి:**

సిపిఐ(ఎంఎల్ )న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రివల్యూ షనరి (ఎన్ డి ఆర్) రెండు విప్లవ సంస్థల విలీన సభ 24/09 /2025 బుధవారం అమరుడు కామ్రేడ్ ముక్తార్ పాషా ప్రాంగణంలో (గాంధీ సెంటర్ క్రీడా మైదానం లో జరిగింది). సభకు ముందు బయ్యారం సంత రోడ్ నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా ఎస్బిఐ బ్యాంకు నుండి గాంధీ సెంటర్ వరకు భారీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత కామ్రేడ్ మేక రామ్ రెడ్డి, కామ్రేడ్ సనప పొమ్మయ్యలు వహించారు. సభ ప్రారంభంలో గోదావరి లోయ విప్లవోద్యమంలో అమరులైన వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరులకు జోహార్లు అర్పిస్తూ విప్లవ పాటలతో సభ ప్రారంభమైంది. ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రివల్యూ షనరి (ఎన్డీఆర్) రాష్ట్ర సెంటర్ నాయకులు కామ్రేడ్ కే అనంతరెడ్డి లు ప్రసంగిస్తూ.. విప్లవోద్యమంలో మితా వాదం, అతివాదం తీవ్ర నష్టాలు కలిగించిందని, మిత వాదం, ఈనాడు విప్లవోద్యమానికి తీవ్ర ప్రమాదకరంగా మారిందన్నారు.

# ఫ్లై ఓవర్ అడ్డుకుని తీరుతాం

### బగ్గుమంటున్న వ్యాపారస్తులు

**తిరుమలగిరి, విశాల భారతి :**

తిరుమలగిరి పట్టణ మండల కేంద్రంలోని చౌరస్తాలో ప్రతిపాదిత ఫ్లైఓవర్ నిర్మాణం పై వ్యాపారులు అగ్రహారం వ్యక్తం చేశారు. భారీ ఎత్తున ర్యాలీ నిర్వహి ంచి రోడ్డుపై బైఠాయించి నిరాసన తెలిపారు. తొర్రూరు వలిగొండ జాతీయ రహదారిపై నిర్మించబోయే ఫ్లైఓవర్ వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని పట్టణ వాణిజ్య కేంద్రం పాడైపోతుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. చౌరస్తా లో ఫ్లై ఓవర్ నిర్మాణం జరగనీయం ఎట్టి పరిస్థితుల్లో నూ అడ్డుకుంటాం అని వ్యాపారులు స్పష్టం చేశారు. వెంటనే జాతీయ రహదారి అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనతో రోడ్డుపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు కొంతసేపటికి పోలీసులు జోక్యం



చేసుకొని వాహనాలను వేరే మార్గం ద్వారా మళ్లించడంతో ట్రాఫిక్ క్రమబద్ధం అయింది. స్థానికులు కూడా వ్యాపారులకు మద్దతు పలుకుతూ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని కూడా సమీక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, సామాజిక ఉద్యమకారులు కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి ప్రవీణ్, వ్యాపారవేత సామా ఆంజనేయులు, జట్టి మురళి, భాస్కర్, త్రిశూల్, దిలీప్, మధు, శ్రీహరి, గణేష్, రాంప్రభూ, బత్తుల శ్రీను నాగ నందు, నాని, సాయిలు, ఈశ్వర్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద గౌరవనీయులైన దేశ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలపై పన్ను భారం పడకుండా జీఎస్టీ %+ూ% తగ్గించడంతో తగ్గింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి గౌరవనీయులైన దేశ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, జోగి రవి, రావుల భాస్కర్, బుచ్చి రెడ్డి, కొమురయ్య, సంతు గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు అడిగే జనార్ధన్ తలారి చిన్నా, శ్రీకాంత్ రెడ్డి, అడికే మహేందర్, అడికే రాజు, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి, అంజమ్మ, వినయ్ రెడ్డి, మజర్, శివ, ఉత్తం, యాదగిరి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**వలిగొండ, విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మ వయోభారంతో బుధవారం మృతి చెందగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ మృతురాలి కుమారుడు ఎర్ర గుట్టకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ ప్రజల అండగా, పక్కన నిలబడటం తన బాధ్యత అని అన్నారు. అరూరు గ్రామంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడ్పాటుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహా యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలకమండలి ధర్మకర్త కొడితాల కర్ణాకర్, బుర్ర మల్లేష్, కొప్పుల బాలరాజు, జినుకల మల్లయ్య, లోతుకుంట రాములు తదితరులు పాల్గొన్నారు.

# దారి మల్లుతున్న యూరియా

### చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు

### యూరియా సరిపడా అందుబాటులో ఉంచాలని డిమాండ్

### ప్రైవేట్ డీలర్ల బ్లాక్ మార్కెట్ ఆరోపణలు

### రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం-వనం సుధాకర్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రైతుల కోసం కేటాయించిన యూరియా ఎరువును కొందరు ప్రైవేట్ డీలర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, వ్యవసాయ అధికారులు మాత్రం దీనిని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఎం సిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం



సుధాకర్ తీవ్రంగా విమర్శించారు.జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ – రైతుల పంటల అదును దాటిపోతున్నా ప్రభుత్వం మాత్రం చీమకుట్టినట్లు కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రైతులు తీవ్ర కష్టాల్లో ఉండగా వారిని ఆదుకునే నాయకత్వం లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రైవేట్ డీలర్ల చేతుల్లోకి వెళ్లిన యూరియాను అదనపు ధరలు కట్టించి రైతులకు లింకులు పెట్టి ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతులకు సరిపడా యూరియా అందించాలనీ, రైతాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్, జిల్లా నాయకులు నర్సింలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై దాగుడుమూతలు

**హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్ల బిల్లు గురించి దిల్లీ పెద్దలను సీఎం రేవంత్‌రెడ్డి ఏనాడూ అడగలేదని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు మొదట చట్ట సవరణ అన్నారని.. తర్వాత ఆర్డినెన్స్.. ఇప్పుడు జీవో అంటున్నారన్నారు. బిల్లుల పేరుతో బీసీలను అవమానిస్తే ఊరుకునేది లేదని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు అడగకపోయినా.. కాంగ్రెస్ పార్టీయే హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
25.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


### పవన్ కళ్యాణ్ హామీ

**కాకినాడ:** కాకినాడ జిల్లా ఉప్పాడలో రెండు రోజులుగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళనను ఎట్టకేలకు విరమించారు. కాలుష్య కారక పరిశ్రమలను మూసి వేయాలని, ఫార్మా కంపెనీల నుంచి విడుదల అవుతున్న వ్యర్థాలు సముద్రంలో కలవడంతో మత్స్య సంపద దెబ్బతింటోందని రెండ్రోజులుగా మత్స్యకారులు ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. డిమాండ్లను పరిష్కరిస్తామని, ఆయా సంఘాల నాయకులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని డిప్యూటీ- సీఎం హామీ ఇచ్చినట్లు- జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు తెలిపారు. దీనిపై మత్స్యకార సంఘాల నాయకులు చర్చించుకున్న అనంతరం ఇవాళ సాయంత్రం ధర్నా విరమిస్తున్నట్లు- ప్రకటించారు. వచ్చే నెల 10వ తేదీ లోగా సమస్యలను పరిష్కరించాలని.. లేని పక్షంలో మరోసారి ధర్నాకు దిగుతామని తెలిపారు.



# కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

### 50 బైక్ లు,ఒక్క కారు రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**కీసర,విశాలభారతి :**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ అహ్మద్ గూడలో బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు.ఈ కార్డెన్ సెర్చ్ లో సుమారు 50 ద్విచక్ర వాహనాలు రెండు ఆటోలు ఒక్క కారు స్వాధీనం చేసుకున్నారు.అలాగే నలుగురు పాత నేరస్థులు గుర్తించారు.స్వయంగా డీసీపీ పద్మజ రెడ్డి పలువురి ఆధార్ కార్డులు పరిశీలించి వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా మల్కాజిగిరి డీసీపీ పద్మజ రెడ్డి మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ నిర్వహించడం అంటే మన మధ్య మంచి వారు ఉన్నారా లేదా చెడ్డ వారు ఉన్నారు అని తెలుసుకోవడమే అన్నారు.మేము స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించి సరియైన పత్రాలు పోలీస్ స్టేషన్లో చూయించి తమ తమ వాహనాలు తీసుకెళ్లాలి అని తెలిపారు.




# సామాజిక సేవకు ప్రతిరూపం ఎన్ఎస్ఎస్

**తొర్రూరు, విశాలభారతి:**

సామాజిక సేవకు ప్రతిరూపం జాతీయ సేవా పథకం అని ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ అన్నారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్-ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని చింతలపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక శిబిరంను జిల్లా కోఆర్డినేటర్ బుధవారం సందర్శించారు. గ్రామానికి రక్షిత మంచినీరు అందించే ఓపెన్ వెల్ బావి చుట్టూ ఉన్న చెతా చెదారం, ముండ్ల కంపను, వ్యర్థాలను విద్యార్థులు తొలగించారు. విద్యార్థులతో కలిసి నారాయణ శ్రమదానం నిర్వహించారు.స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణతో కలిసి ఈసం నారాయణ మాట్లాడారు.1969 నుంచి ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగు తున్నాయని తెలిపారు. ప్రత్యేక శిబిరాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం కాకతీయ యూనివర్సిటీ కి రూ.61 లక్షలు కేటాయించిందని తెలిపారు. సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరు లుగా ఎదుగుతారని తెలిపారు. కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ప్రతి నిధులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.



# లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సుదర్శన హోమం

### ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరి రాజు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

శ్రీశ్రీశ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో( గౌరెల్లి గుట్ట) స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని నేడు ఉదయం ఎనిమిది గంటల సమయంలో లక్ష్మీ నరసింహ స్వామి వారికి అభిషేకం సుదర్శన హోమం కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగు తుందని ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరు రాజు తెలిపారు, ఇట్టి కార్యక్రమానికి సమస్త గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు అన్ని పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా సంఘ నాయ కురాలు యువజన సంఘాల నాయకులు యువ కులు ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విచ్చేసి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసా దాలు స్వీకరించాలని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు నీడూరు రాజు,గ్యార దివ్యదాస్, చిట్టి గారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణం కొరకు 3 కోట్ల 45 లక్షలు మంజూరు

### కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:**

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సీసీ రోడ్ల నిర్మాణం కొరకు 3 కోట్ల 45 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వీ కర్ణన్ కి మరియు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కి, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి కొరకు పలు కాలనీలలో రోడ్ల నిర్మాణం కొరకు 3 కోటిల 45 లక్షలు రూపాయలు మంజూరు చేయించడం చాలా సంతోషంగా ఉందని,త్వరలోనే పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది.త్వరలోనే శివారు కాలనీలు అభివృద్ధి మరియు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, కాలనీ అధ్యక్షులు సాంబశివరావు, బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హనుమంత్, కాలనీ సభ్యులు గోపాల్ రెడ్డి, ఆంజనేయులు, రవికుమార్, సూర్యనారాయణ, హరీష్, శ్రీధర్ కుమార్, యాదయ్య తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర సమరయోధులను గౌరవిద్దాం

### సాయి ప్రసాద్ గౌడ్

**సికింద్రాబాద్, విశాలభారతి:**

స్వాతంత్ర్య సమరయోధులను గౌరవిద్దాం అని బిజెపి బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్ అన్నారు గత 25 సంవత్సరాల క్రితం జామై ఉస్మానియా అంబర్ నగర్ బస్తీలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రతి సంవత్సరం స్థానికుల సొంత నిధులతో అలంకరణ చేస్తుండే వారు అని చెప్పారు. వచ్చేనెల అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి సందర్భంగా జిహెచ్ఎంసి నిధుల ద్వారా శాశ్వతంగా జయంతి, వర్ధంతి సందర్భంగా పూలతో అలంకరణ చేయవలసిందిగా బౌద్ధ నగర్ బిజెపి అధ్యక్షులు పి. సాయి ప్రసాద్ గౌడ్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవి కిరణ్ ని బస్తీ వాసులతో కలిసి బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల యొక్క విగ్రహాలను ఈ ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచి వాళ్ల యొక్క జయంతి,వర్ధంతి లకు ప్రజలు నివాళులర్పించే విధంగా పరిసరాలు శుభ్రపరిచి విగ్రహాలకు పూలతో అలంకరణ చేసి వారిని గౌరవించుకునేలా చేయాలని అన్నారు. అంతే కాకుండా స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చూడాలని సాయి ప్రసాద్ గౌడ్ తెలిపారు. జోనల్ కమిషనర్ కలిసిన వారిలో బెలిదె రవికుమార్ గుప్తా, నాగరాజు,నాని, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్పు చేయాలి



### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య

**మందల్లగూడెం, విశాలభారతి:**

సింగరాయ చెరువు,తూర్పు గూడెం,కుంట్ల గూడెం ట్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు కోల్పోయిన రైతులతో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ ట్రిబుల్ ఆర్ సంబంధిత భూములు పరిశీలించడం జరిగింది. తదనంతరం వారు మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ ను వెంటనే మార్చాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.రైతులతో మాట్లాడకుండా గ్రామసభలు నిర్వహించకుండా భూ సేకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. బలవంతంగా రైతుల భూములను తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చుస్తున్నారని,రైతుల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరిస్తున్నాము.ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు కొండే శ్రీశైలం,చప్పిడి రాఘవరెడ్డి,బోరం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సింగల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి,చప్పిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మి రెడ్డి డిమాండ్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నిర్మాణాలు ప్రభుత్వానికి, ప్రజలకు భారీ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నాయని ఆమె తీవ్రంగా విమర్శించారు. పూర్తి వివరాల ప్రకారం – పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో సర్వే నంబర్లు 184, 185లో విసిబిఆర్సంస్థకు చెందినవారిగా భావిస్తున్న ఒక వాణిజ్య సముదాయం మరియు ఇతర వ్యాపార సంస్థలు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించబడ్డాయి. దీని వలన ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోవడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థపైనా ప్రతికూల ప్రభావం పడుతోందని ఆమె అభిప్రాయపడ్డారు.అలాగే, సర్వే నంబర్లు 189, 191లో సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో భారీ గొడౌన్‌లు కూడా అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించబడ్డాయని, ఈ నిర్మాణాలు ప్రభుత్వ నియమావళిని ఉల్లంఘిస్తున్నాయని ఆమె చెప్పారు. సరైన పన్నులు చెల్లించకపోవడం వల్ల అక్రమ వ్యాపారాలు పెరుగుతున్నాయి, ప్రభుత్వ ఖజానాకు నష్టాలు కలుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదులు అందజేశానని ఆమె తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రతి ఆడబిడ్డకు చీరల పంపిణీ చేయాలి

**తిరుమలగిరి, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తురూపమైనటువంటి బతుకమ్మ పండుగ కు రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా చీరల పంపిణీ నిర్వహించాలి. చీరల పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు మాత్రమే చీరలు పంపిణీ చేస్తాం అనిఆలోచించడం అవివేకం అని ఆ విధమైన నిర్ణయాలు తీసుకోవడం తెలంగాణ ఆడపడుచులందరిని అవమానించినట్లే అని బీసీ హక్కుల సాధన సమితి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ బండారి కిరణ్ ఒక ప్రకటనలో అన్నారు. గత ప్రభుత్వాలు బతుకమ్మ పండుగ నాటికి చీరలను పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈసారి చీరల పంపిణీ కార్యక్రమం ఆలస్యమైన అమృతం లాగా రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకి చీరలను పంపిణీ చేసి తెలంగాణ ఆడపడుచు ఆత్మ గౌరవాన్ని కాపాడాలని, కేవలం కొంతమంది మాత్రమే ఓట్లు వేస్తే ప్రభుత్వాలు ఏర్పడవని,గుర్తు చేశారు.ఈ రకమైన ధోరణి అవలంబిస్తే మహిళల్లో విభేదాలు సృష్టించినట్లు అవుతుందన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ప్రతి ఆడబిడ్డ కి చీరల పంపిణీ చేసి ప్రభుత్వానికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు.

### హాస్టల్‌లో కార్మికుడి అనుమానాస్పద మృతి

**హైదరాబాద్:** మియాపూర్‌లోని ఓ హాస్టల్‌లో దారుణం చోటు-చేసుకుంది. ప్లంబర్‌గా పని చేస్తూ హాస్టల్‌లో ఉంటున్న ఖమ్మం జిల్లాకు చెందిన గణేష్ అనే యువకుడు హాస్టల్‌లో అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. హాస్టల్‌లో విగతజీవిగా పడి ఉండటంతో హాస్టల్ నిర్వహకులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలిసి హాస్టల్ వద్దకువచ్చిన మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు.

# వైభవంగా బతుకమ్మ సంబరాలు

**హైదరాబాద్, విశాలభారతి:**

తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ మరియు కార్యదర్శి శ్రీ కుర్రాడి శ్రీనివాస్ పర్యవేక్షణలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రభుత్వ శాఖలకు చెందిన వందలాది మంది మహిళా ఉద్యోగులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, విశిష్ట అతిథులుగా రాష్ట్ర స్థాయి ప్రముఖులు విచ్చేసి వేడుకకు మరింత శోభను తీసుకొచ్చారు. వేడుకల్లో ప్రసంగించిన ఏడుగురు ప్రముఖులు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను, ఉద్యోగుల సంక్షేమాన్ని, మహిళా సాధికారతను స్పృశించారు. విక్రమ్ కుమార్ వేదికపై ఉన్న అతిథులకు మరియు మహిళా ఉద్యోగులకు స్వాగతం పలికారు.



వేడుక విజయవంతం కావడానికి కృషి చేసిన కార్యవర్గాన్ని అభినందించారు. మహిళా ఉద్యోగులకు 3 గంటలకే కార్యాలయం నుండి బయలుదేరడానికి అనుమతి ఇచ్చిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, కార్యవర్గ సభ్యులు ఖాలెద్ అహ్మద్, వైదిక్ శేస్త్ర, ముఖీమ్ ఖురేషీ, శ్రీధర్, సెంట్రల్ యూనియన్ కార్యవర్గ సభ్యులు శ్రీమతి ఉమ, శ్రీమతి శైలజ, గీత, సుజాత, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ ,వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అధ్యక్షులు శ్రీ విక్రమ్ కుమార్ మరియు కార్యదర్శి శ్రీ కుర్రాడి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు.